**TATA MADHUSUDHAN**
**M.L.C**
Khammam, Telangana

Quarter No. 1104, 11th Floor,
M.S. Block-III, Old MLA Quarters,
Hyderguda, Hyderabad - 500029
e-mail: tatamadhu@gmail.com

Date: 07.09.2026

ఈరోజు జరిగిన శాసనసభ బయట గేట్ వద్ద జరిగిన సంఘటనకు సంబంధించి నేను అనని మాటలను నాకు ఆపాదిస్తున్నారు. ఈ విషయంపై నా వివరణ ఇవ్వడం అవసరమని భావిస్తున్నాను. ఈరోజు మహిళా శాసనసభ్యులతో పాటు మా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై దాడి జరిగింది. నాపై కూడా దాడి చేసి నా ప్యాంటు ఊడపీకేందుకు ప్రయత్నించారు. నా గొంతు నొక్కడానికి కూడా ప్రయత్నించారు. చెప్పడానికి వీలుకానీ రీతిలో బండబూతులు తిడుతూ.. నా డొక్కలో పిడిగుద్దులు గుద్దుతూ దాడి చేశారు. ఈ ఘటనతో తీవ్ర ఆవేదన, గురైన నేను, ఆ దాడి ఎవరు చేశారు?, నా ప్యాంటు లాగేందుకు ఎవరు ప్రయత్నించారు?, అలా చేయమని ఎవరు ఆదేశించారు? అంటూ ఆవేదన వ్యక్తం చేసాను. ఆ సమయంలో కూడా నేను స్పీకర్ గారిని అనలేదు. **స్పీకర్ వ్యవస్థ పట్ల, వ్యక్తిగతంగా స్పీకర్ గారి పట్ల నాకు ఎంతో గౌరవం ఉంది. వారిని ఉద్దేశించి నేను ఒక్క మాటకూడా అనలేదు. కాబట్టి నేను అనని మాటలను నాకు ఆపాదించడం సరైంది కాదు. ఒకవేళ నేను అన్న మాటల్లో ఏదైనా స్పీకర్ గారిని ఉద్దేశించినట్లు భావిస్తే, ఆ మాటలను నేను ఉపసంహరించుకుంటున్నాను. అందుకు విచారం వ్యక్తం చేస్తున్నాను.**

శాంతియుతంగా సభలోకి వెళ్లేందుకు ప్రయత్నించిన మా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై, ముఖ్యంగా మహిళా శాసనసభ్యులపై పోలీసులు వ్యవహరించిన తీరు తీవ్రంగా ఖండించాల్సిన విషయం. మగ పోలీసులు మహిళా శాసనసభ్యుల చీరలు లాగడం, జుట్టు పట్టుకోవడం, గొంతు నొక్కడం వంటి ఘటనలు సభ్య సమాజం సిగ్గుపడే విధంగా ఉన్నాయి. అదేవిధంగా మా సీనియర్ నాయకులు యాదవరెడ్డి గారు, జగదీష్ రెడ్డి గారు, హరీష్ రావు గారు, కేటీఆర్ గారు, డాక్టర్ సంజయ్, గారిపై కూడా పోలీసులు దాడి చేసి ఈడ్చుకెళ్లారు. ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధుల పట్ల ఇలాంటి వ్యవహారం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు.

మా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్యంగా మహిళా శాసనసభ్యులపై జరిగిన ఈ దాడికి బాధ్యత వహిస్తూ, హోంశాఖ మంత్రిగా ఉన్న ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు క్షమాపణ చెప్పాలి. దాడికి పాల్పడిన పోలీసులపై తగిన చర్యలు తీసుకోవాలి. నేను మాట్లాడిన మాటలను వక్రీకరించి అసలు జరిగిన ఘటనను పక్కదారి పట్టించడం కాకుండా, ప్రజాప్రతినిధులపై జరిగిన దాడిపై ప్రభుత్వం బాధ్యత తీసుకుని చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

తాతా మధు